**16-10-2021** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ బుద్ధిని జ్ఞాన మథనంలో బిజీగా పెట్టుకున్నట్లయితే అన్ని చింతల నుండి దూరమవుతారు, సంతోషం సదా నిలిచి ఉంటుంది"

ప్రశ్న:- ఎవరైతే స్వయాన్ని శివబాబా యజ్ఞ సేవకులుగా భావిస్తారో, వారి గుర్తులను వినిపించండి?

జవాబు:- శివబాబా ఈ బ్రహ్మ నోటి ద్వారా ఏదైతే చెప్తారో, దానిని వారు వెంటనే అంగీకరిస్తారు. ఏది చెప్తే, అది అంగీకరించడం - దానిసే శ్రీమతం అని అంటారు. శ్రీ శ్రీ శివబాబా మతం అనుసారంగా నడుచుకున్నట్లయితేనే మీరు శ్రేష్ఠంగా తయారవుతారు. శ్రేష్ఠంగా తయారవ్వడం అనగా విజయమాలలోకి రావడము.

గీతము:- ఓం నమః శివాయ...

ఓంశాంతి. సాలిగ్రామాల కోసం శివ భగవానువాచ. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి అర్థం చేయిస్తున్నారు. ఇక్కడ మనం స్వయాన్ని ఆత్మగా భావించి కూర్చోవాలని ఇప్పుడు పిల్లలైన మీరు తెలుసుకున్నారు. మొత్తం ప్రపంచంలో, స్వయాన్ని ఆత్మగా భావించే మనుష్యులు ఒక్కరు కూడా ఉండరు. ఆత్మ అంటే ఏమిటో కూడా తెలియనప్పుడు, ఇక పరమాత్మను ఎలా తెలుసుకుంటారు. తండ్రి ద్వారానే మీకు ఆత్మ గురించిన వివరణ లభిస్తుంది, అసలు మూలమేమిటో తెలుస్తుంది. మనుష్యులకు ఏమీ తెలియని కారణంగా ఎంత దుఃఖితులుగా ఉన్నారు. ఈ డ్రామా లేక సృష్టి రూపీ కల్పవృక్షం యొక్క ఆయువు 5 వేల సంవత్సరాలని పిల్లలైన మీకు తెలుసు. ఒకవేళ మామిడి బీజం చైతన్యంగా ఉంటే - నేను బీజాన్ని, నా నుండి ఈ వృక్షం ఇలా వెలువడింది అని అర్థం చేయించేది. కానీ అది జడమైనది. చైతన్యమైన వృక్షం ఒక్కటే. ప్రారంభం నుండి మొదలుకొని అంతిమం వరకు ఈ పూర్తి వృక్షం యొక్క జ్ఞానం మీకు లభించింది. మీరు నంబరువారు పురుషార్థానుసారంగా అర్థం చేసుకోగలరు. తండ్రి అంటారు - నేను ఈ మనుష్య సృష్టి యొక్క బీజాన్ని, సత్-చిత్-ఆనంద స్వరూపుడను, నన్ను జ్ఞానసాగరుడని అంటారు. ఈ మహిమ నిరాకారుడిది. తండ్రి మహిమ అన్నింటికన్నా అతీతమైనదని మీకు తెలుసు. మనుష్యులకు తండ్రి మహిమ గురించి అసలు తెలియదు. ఈ లక్ష్మీనారాయణులు మొదలైనవారు దేవతలు కానీ వారికి కూడా ఈ జ్ఞానం లేదు. ఈ డ్రామా జ్ఞానం మీకు లభించింది. ఈ సృష్టి చక్రం ఎలా తిరుగుతుంది అనేది మీకు తెలుసు, దేవతలుగా అయిన తర్వాత ఈ జ్ఞానం ఉండదు. ఇది అద్భుతం కదా. మీరు ఈ డ్రామాలోని పాత్రధారులు కదా. మీకు రచయిత మరియు రచనల ఆదిమధ్యాంతాల జ్ఞానముంది. ఇకపోతే, శూద్ర వర్ణం వారికి గాని, దేవతా వర్ణం వారికి గాని ఈ జ్ఞానం లేదు. ఎలాగైతే పండుగల గురించి, అవి పరంపరగా జరుగుతున్నాయని అంటారో, అలా జ్ఞానం పరంపరగా కొనసాగుతుందని కాదు. సత్యయుగంలో ఈ పండుగల గురించి ఎవరికీ తెలియదని ఇప్పుడు మీరు అర్థం చేసుకుంటారు. అక్కడ ఏమీ గుర్తుండదు. అక్కడ రాజ్యం చేస్తారు. ఇప్పుడు మీ అందరి బుద్ధి తాళం తెరుచుకుంది. ముఖ్యమైన క్రియేటర్ (రచయిత), డైరెక్టర్ (దర్శకుడు), ప్రిన్సిపల్ యాక్టర్ (ముఖ్య పాత్రధారి) గురించి మీకు తెలుసు. మీకు ఎంత మంచి జ్ఞానం లభిస్తుంది. ఈ జ్ఞానం గురించి తెలియనివారు బుద్ధిహీనులు. మీరు కూడా బుద్ధిహీనులుగా ఉండేవారు. ఇప్పుడు దేవతలుగా తయారవుతున్నారు. ఈ జ్ఞానం ఎవరి బుద్ధిలోనైతే మెదులుతూ ఉంటుందో, వారికి అపారమైన సంతోషముంటుంది. ఈ జ్ఞానాన్ని మీరు తప్ప ఇంకెవ్వరూ అర్థం చేసుకోలేరు. గాడ్ ఫాదర్ నే వరల్డ్ ఆల్మైటీ అథారిటీ (సర్వశక్తివంతుడు), నాలెడ్జ్ ఫుల్ (జ్ఞానసాగరుడు) అని అంటారు, వారి వద్ద దేని గురించిన జ్ఞానం ఉంది? వారికి అన్ని వేద-శాస్త్రాలు, సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానం ఉంది. శాస్త్రాలలో కూడా రచయిత మరియు రచనల గురించిన జ్ఞానం లేదు. అందుకే, ఋషులు, మునులు మొదలైనవారు - మాకు రచయిత మరియు రచనల గురించి తెలియదు అని చెప్తూ వచ్చారు. అర్థం చేయించేవారు ఒక్కరే అన్నప్పుడు ఇతరులకు ఎలా తెలుస్తుంది. ఈ జ్ఞానాన్ని పిల్లలైన మీరు తప్ప ఇంకెవ్వరూ ఇవ్వలేరు. మీకు ఇచ్చేవారు తండ్రి. వారు ఎంత నాలెడ్జ్ ఫుల్. మీరు ఎంతటి పదవిని పొందుతారు. మనం అనంతమైన తండ్రి సంతానమని మీకు ఎంత సంతోషముండాలి. జ్ఞానంతో బుద్ధి నిండుగా ఉండాలి. మీకు తెలియనిదంటూ ఏదీ లేదు. ఇప్పుడు మీరు మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ గా తయారవుతున్నారు. ఏ ఆత్మ అయితే తమోప్రధానంగా అయిందో, ఆ ఆత్మ తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ సతోప్రధానంగా అవుతుంది. నంబరువారుగా ఉంటారు కదా. కొందరి బుద్ధి తమో నుండి రజోగా అయి ఉంటుంది, కొందరిది రజో నుండి సతోగా అయి ఉంటుంది. ఇప్పుడు ఎవరి బుద్ధి సతోప్రధానంగా లేదు. సతోప్రధానంగా అయినప్పుడు మీరు కర్మాతీత అవస్థను చేరుకుంటారు. అప్పుడిక రాజ్యం చేసేందుకు కొత్త ప్రపంచం

కావాలి. ఈ యజ్ఞం పూర్తి అయినప్పుడు, ఇందులో మొత్తం పాత ప్రపంచమంతా ఆహుతి అవుతుంది. అప్పుడు, చదువు కూడా నంబరువారు పురుషార్థం అనుసారంగా పూర్తవుతుంది. స్కూల్లో విద్యార్థులు - మేము ఈ పరీక్ష పాస్ అయిన తర్వాత ఆ క్లాసులోకి ట్రాన్స్ఫర్ అవుతామని భావిస్తారు. అలా మీరు కూడా కర్మాతీత అవస్థను చేరుకున్నప్పుడు, ఈ మృత్యులోకం నుండి ట్రాన్స్ఫర్ అయి అమరపురిలోకి వెళ్ళిపోతారు. ఇప్పుడు ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ అవ్వాల్సి ఉందని మీకు తెలుసు. పవిత్రంగా అయి అమరలోకంలోకి వెళ్తారు. వాస్తవానికి మనం శాంతిధామ నివాసులము, తర్వాత పాత్రను అభినయిస్తూ-అభినయిస్తూ అమరలోకం నుండి మృత్యులోకానికి చేరుకున్నాము. ఈ జ్ఞానమంతా బుద్ధిలో ఉన్నట్లయితే సంతోషముంటుంది. జ్ఞానం తప్ప ఇంకేదీ రుచించదు. ఇప్పుడు మనం చదువుకొని కొత్త ప్రపంచానికి యజమానులుగా అవుతాము - ఇది కూడా అర్థం చేయించాలి. ఇక్కడ పతితులే ఉన్నారు, దేవతలు ఎవరూ లేరు. మనుష్యుల నుండి దేవతలుగా ఎవరు తయారుచేస్తారు? తండ్రి మాత్రమే తయారుచేయగలరు. ఒకప్పుడు స్వర్గముండేదని, అందులో లక్ష్మీనారాయణుల రాజ్యముండేదని ఇప్పుడు మీరు అర్థం చేయించగలరు. దానిని ఎవరు స్థాపన చేసారు? హెవెన్లీ గాడ్ ఫాదర్ స్వర్గాన్ని స్థాపన చేసారు. అక్కడ దేవీ-దేవతలు రాజ్యం చేస్తారు, అక్కడ వేరే ధర్మమేదీ ఉండదు. ఇది చాలా పెద్ద అనంతమైన నాటకము. మీరు చైతన్యమైనవారు కదా. ఈ వృక్షం యొక్క బీజం పైన ఉన్నారని మీకు తెలుసు. తండ్రి కూడా అవినాశీ. మీరు కూడా అవినాశీ. ఇప్పుడు మొత్తం వృక్షమంతా శిథిలావస్థకు చేరుకుంది. ఈ సమయంలో మనుష్యులందరూ ముళ్ళలా తయారయ్యారు. ఇది ముళ్ళ అడవి కదా. అందరూ ఒకరికొకరు దుఃఖమునిచ్చుకునేవారే. తండ్రియే తోట యజమాని, వారిని నావికుడు అని కూడా అంటారు. మీరు కూడా నావను నడిపించడం నేర్చుకుంటున్నారు. ప్రతి ఒక్కరి నావ తీరాన్ని ఎలా చేరుకుంటుంది అనేది మీకు కూర్చొని అర్థం చేయిస్తారు. నావ అంటే కేవలం శరీరము కాదు. నావ అంటే - ఆత్మ మరియు శరీరం, రెండింటితోనూ తయారుచేయబడింది. నా నావను తీరానికి చేర్చండి అని పాడుతారు కూడా. ఇప్పుడు ఆత్మ కూడా పతితంగా ఉంది, శరీరం కూడా పతితంగా ఉంది. ఇప్పుడు తీరానికి ఎలా చేరుకుంటారు మరియు ఎక్కడికి వెళ్ళాలి? ఇప్పుడు మీరు మూలవతనం, సూక్ష్మవతనం, స్థూలవతనం... సత్యయుగం నుండి మొదలుకొని కలియుగం వరకు అన్ని రహస్యాలను తెలుసుకున్నారు. అయినా సరే, బుద్ధిలో ఈ విషయాలు ఎందుకు ఉండవు! మీరు ఎందుకు మర్చిపోతారు? ఈ విషయాలు బుద్ధిలో సదా మెదులుతూ ఉన్నట్లయితే మీరు సంతోషంగా ఉంటారు, చింతల నుండి దూరమైపోతారు.

బాబా మమ్మల్ని తీసుకువెళ్ళేందుకు వచ్చారని మీకు తెలుసు. ఏ జ్ఞానం అయితే తండ్రిలో ఉందో, అది మనకు ఇస్తున్నారు. ఇవి పూర్తిగా కొత్త విషయాలు, వీటిని తండ్రి తప్ప ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. నిరాకార తండ్రి, సాకారుని ద్వారా వినిపిస్తారు. మీరు కూడా ఈ శరీరం ద్వారా వింటారు. కనుక తండ్రి పిల్లలైన మిమ్మల్ని కూడా తమ సమానంగా తయారుచేస్తారు. తండ్రికి ఏ మహిమ ఉందో, అది మీకు కూడా ఉండాలి, తేడా ఏమీ లేదు. తండ్రి అంటారు - కేవలం నేను జనన-మరణాలలోకి రాను, మీరు జనన-మరణాలలోకి వస్తారు. మీరు నన్ను జ్ఞానసాగరుడు, సుఖసాగరుడు... అని అంటారు కనుక తప్పకుండా నేను మీకు జ్ఞానాన్ని ఇస్తాను, కల్ప-కల్పము ఇస్తాను. మనం 84 జన్మల చక్రం తిరిగి ఇప్పుడు అంతిమంలో ఉన్నామని మీరు అర్థం చేసుకున్నారు. మళ్ళీ తండ్రి మనల్ని మొదటి నంబరులోకి తీసుకువెళ్తారు. ఇది జ్ఞానం కదా. నాలెడ్జ్ ఈజ్ సోర్స్ ఆఫ్ ఇన్కమ్ (జ్ఞానం సంపాదనకు ఆధారము). ఎవరు ఎంతగా చదువుకుంటారో, వారి సంపాదన అలా ఉంటుంది. ఇది జ్ఞానం కూడా, వ్యాపారం కూడా. మీరు బాబాకు మీ వద్ద ఉన్న చెత్తను ఇస్తారు. ఎవరైనా మరణించినప్పుడు, వారికి చెందినవి ఆ అంత్యక్రియలు జరిపే పురోహితుడికి ఇస్తారు కదా. ఇక్కడ మీరు జీవించి ఉండగానే ఇవ్వాలి. వాస్తవానికి అది ఈ సమయానికి సంబంధించిన విషయము. తండ్రి అంటారు - మీ వద్ద ఉన్నదంతా మరణించే కన్నా ముందే ఇవ్వండి. మీరు ట్రస్టీలుగా అవ్వండి. లేదంటే మీ వద్ద ఏదైతే ఉంటుందో, అది అంతిమంలో గుర్తుకొస్తుంది. ఉదాహరణకు షావుకారులు జ్ఞానం తీసుకోరు. వారి సంపద కేవలం ఒక్క జన్మకే కదా. శరీరమైతే వదులుతారు, ఇక కర్మల అనుసారంగా ఎక్కడికి వెళ్ళి జన్మ తీసుకుంటారు అనేది తెలియదు. ఇప్పుడు మనమెంత పురుషార్థం చేస్తామో, అంత ప్రారబ్ధాన్ని పొందుతామని మీకైతే తెలుసు. ఈ సమయంలో అందరూ భౌతిక సేవ చేసేవారే. ఆత్మిక సేవ గురించి ఎవరికీ తెలియదు. సుప్రీమ్ ఆత్మ వచ్చి మీకు జ్ఞానాన్ని అర్థం చేయిస్తారు. వారు సుఖసాగరుడు, దుఃఖహర్త-సుఖకర్త. వారి శివజయంతిని కూడా జరుపుకుంటారు కానీ ఈ విషయం బుద్ధిలోకి రాదు. బాబా మనకు మళ్ళీ 5 వేల సంవత్సరాల తర్వాత వచ్చి వినిపిస్తారు - అనే జ్ఞానం ఇప్పుడు మీ బుద్ధిలో ఉంది. సత్యయుగంలో ఈ జ్ఞానం ఉండదు, మరి కలియుగంలో ఎక్కడ నుండి వస్తుంది. ఈ లక్ష్మీనారాయణుల మందిరాలను మనమెందుకు తయారుచేస్తాము, వీరు ఎవరు, వీరికి ఈ రాజ్యాన్ని ఎవరిచ్చారు అనేది ప్రపంచంలో ఎవ్వరికీ తెలియదు. ఇది వారి కర్మల ఫలం కదా. ఇప్పుడు తండ్రి కూర్చొని మీకు

కర్మ-అకర్మ-వికర్మల గతిని అర్థం చేయిస్తారు. భగవానువాచ కదా. గీత ద్వారానే ఆది సనాతన దేవీ-దేవతా ధర్మ స్థాపన జరుగుతుంది. అక్కడ కొద్దిమంది మనుష్యులే ఉంటారు. మిగిలినవారంతా తప్పకుండా ముక్తిని పొందుతూ ఉండవచ్చు. మహాభారత యుద్ధం గురించి కూడా రాయబడి ఉంది. చాలా ఆపదలు వస్తాయి. ప్రకృతి వైపరీత్యాలు జరుగుతాయి. పాత ప్రపంచం సమాప్తమవుతుంది. ఈ బాంబులు, మిసైల్స్ అప్పటివే. ఇది ఆ వినాశన సమయమే, ఈ సమయంలోనే భగవంతుడు వచ్చి రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచించారు, దీని ద్వారానే వినాశ జ్వాల వెలువడింది. భగవంతుడు సుఖ-శాంతుల కోసం యజ్ఞాన్ని రచిస్తారు. ఇకపోతే, దుఃఖం-అశాంతి తప్పకుండా వినాశనమవుతాయి. ఈ ఈశ్వరీయ జ్ఞాన యజ్ఞంలో మొత్తం సృష్టి అంతా స్వాహా అవుతుంది. ఈ విషయాలు మీ బుద్ధిలో ఉన్నాయి.

మనము బ్రాహ్మణులము. ఈ శివబాబా యజ్ఞంలో బ్రాహ్మణులైన మనం సేవకులము. మనం సత్యాతి-సత్యమైన ముఖవంశావళి బ్రాహ్మణులము. తండ్రి పిల్లలైన మీకు నోటితో ఏదైతే చెప్తారో, దానిని అంగీకరించాలి. మనం శ్రీమతం అనుసారంగానే నడుచుకోవాలి. శ్రీ శ్రీ శివబాబా మతం అనుసారంగా మనం శ్రేష్ఠంగా అయి మాలలో మణులుగా అవుతామని కూడా మీకు తెలుసు. మాలలో మణులను వంశావళి అంటారు. వంశ వృక్షముంటుంది కదా, అది వృద్ధి చెందుతూ ఉంటుంది. తండ్రి స్వయంగా వంశ వృక్షాన్ని తయారుచేసారు, ఇది కూడా వంశ వృక్షమే. పైన నిరాకార శివబాబా ఉన్నారు, తర్వాత ఆత్మలున్నారు. నిరాకార వంశ వృక్షము, తర్వాత సాకారమవుతుంది. మొట్టమొదటి నంబరులో ఉన్నవారు ప్రజాపిత, వీరు సాకారీ, వారు ఆకారీ. ఆత్మిక తండ్రి వచ్చి ప్రజాపిత బ్రహ్మా ద్వారా రచిస్తారు. మీరు వచ్చి పతిత ప్రపంచాన్ని పావనంగా తయారుచేయండి అని అంటారు కూడా. ప్రళయం ఎప్పుడూ జరగదు. ప్రపంచ చరిత్ర-భూగోళాలు రిపీట్ అవుతాయి. పాత ప్రపంచం మళ్ళీ కొత్తగా అవుతుంది. ఇప్పుడు మీరు కొత్త ప్రపంచం కోసం పురుషార్థం చేస్తున్నారు. ఈ అనంతమైన జ్ఞానాన్ని అనంతమైన తండ్రే ఇస్తారు. హద్దు వారసత్వం ఉన్నప్పటికీ అనంతమైన తండ్రిని గుర్తు చేసుకుంటారు. ఓ భగవంతుడా అని అంటారు కదా. ఎవరైనా మరణించేటప్పుడు - గాడ్ ఫాదర్ ను స్మృతి చేయండని అంటారు. అంటే, ఇద్దరు తండ్రులున్నారని ఋజువవుతుంది కదా. ఆత్మలందరూ సోదరులు. ఆత్మనే పిలుస్తుంది - ఓ దుఃఖహర్త-సుఖకర్త, ఓ ముక్తిదాత రండి, ఇంటికి వెళ్ళేందుకు మాకు మార్గం చూపించండి అని. మనకు ఇల్లు గుర్తుంది కానీ వెళ్ళలేము, ఎందుకంటే మాయ రెక్కలను కట్ చేసింది. ఎవరూ తిరిగి ఇంటికి వెళ్ళలేరు. ఇప్పుడు మీ జ్యోతిని మీరే వెలిగించుకోవాలి. తండ్రిని స్మృతి చేసినట్లయితే జ్యోతిలో ఆజ్యం నిండుతుంది. జ్యోతి పూర్తిగా ఆరిపోదు. ఎవరైనా మరణిస్తే, దీపం వెలిగిస్తారు. అందులో నేయి వేస్తూ ఉండడానికి ప్రత్యేకంగా ఒకరిని నియమిస్తారు, లేదంటే అంధకారమవుతుందని భావిస్తారు. ఇప్పుడు మీరు యోగబలంతో నేతిని వేయాలి, అప్పుడు ఘోరమైన అంధకారం నుండి ప్రకాశంలోకి వస్తారు, అది దీపావళి అవుతుంది. దీపావళి సత్యయుగంలో జరుగుతుంది, ఇక్కడ కాదు. ఏ ఉత్సవాలనైతే జరుపుకుంటూ ఉంటారో, వాటి రహస్యాలను కూడా మీరు అర్థం చేసుకున్నారు. ఆ మనుష్యులైతే ఏమీ అర్థం చేసుకోరు. అయినా, ఈ రాఖీ మొదలైనవి పవిత్రంగా ఉండడం కోసమని అర్థం చేయించడం జరుగుతుంది. మనుష్యులకు జ్ఞాన ఇంజెక్షన్ ను ఎంత యుక్తిగా ఇవ్వాలంటే, వారు తమను తాము భ్రష్టాచారులమని అర్థం చేసుకోవాలి. శ్రేష్ఠాచారులుగా తండ్రి మాత్రమే తయారుచేస్తారు. తండ్రి అంటారు - మన్మనాభవ - అప్పుడు మీరు తమోప్రధానం నుండి సతోప్రధానంగా అవుతారు. యుక్తిగా బాణం వేయాలి, మాట్లాడేటువంటి శక్తి కావాలి. ఇప్పుడు మీరు సర్వశక్తివంతుడైన తండ్రి నుండి శక్తిని పొంది, మాయపై విజయం పొందుతారు. అప్పుడు మీకు రాజ్యభాగ్యం లభిస్తుంది. తండ్రి తప్ప ఇంకెవరూ విజయం పొందేలా చేయలేరు. తండ్రి అంటారు - పిల్లలూ, ఎలా ఉన్న మిమ్మల్ని ఎలా తయారుచేస్తానో చూడండి. ఇప్పుడు అలాంటి తండ్రిని తప్పకుండా నిరంతరం స్మృతి చేయాలి, అప్పుడు వికర్మలు వినాశనమవుతాయి. తండ్రి అంటారు - నన్నొక్కరినే స్మృతి చేస్తే అంతమతి సో గతి జరుగుతుంది (అంతిమ సమయంలో ఎటువంటి ఆలోచనలతో చనిపోతారో, అలాంటి జన్మ లభిస్తుంది). ఎలాంటి ఆలోచనలు చేస్తారో, అలా తయారవుతారు కనుక తండ్రి అంటారు - నన్ను స్మృతి చేస్తూ-చేస్తూ మీరు కూడా అలా తయారవుతారు. స్మృతి ద్వారా వికర్మలు కూడా వినాశనమవుతాయి మరియు తమ ఇంటికి తిరిగి వెళ్తారు. ఈ జ్ఞానం సంపాదనకు ఆధారము. ఆరోగ్యం, ఐశ్వర్యం ఉంటే ఆనందం కూడా ఉంటుంది. అక్కడ ఆయువు చాలా ఎక్కువగా ఉంటుంది. యోగేశ్వరుడు అని కృష్ణుడిని అనరు. యోగేశ్వరులు మీరు. ఈశ్వరుడు మీకు యోగాన్ని నేర్పిస్తున్నారు. ఇది రాజయోగము. యోగం జోడించి మీరు రాజ్యభాగ్యాన్ని పొందుతారు. ఈశ్వరుడు మీకు యోగం నేర్పించి రాజ్య వారసత్వాన్ని ఇస్తారు. మీకు రాజ్యం ఎవరిచ్చారు? తండ్రి ఇచ్చారు. తండ్రి అంటారు - అల్ఫ్ ను (భగవంతుడిని) స్మృతి చేయండి. తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేస్తే, పాపాలు తొలగుతూ ఉంటాయి. ఇది చాలా సహజము. మీ బుద్ధిలో ఎంత జ్ఞానముంది. భగవంతుని పిల్లలైన మీరు మాస్టర్ గాడ్ అయినట్లు. అలాగని తండ్రి

వద్ద కూర్చుండిపోకూడదు. మనం పాత్రను అభినయించాలి, ఇందులో దేహీ-అభిమానులుగా అవ్వాలి. అచ్ఛా.

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి ఏదైతే జ్ఞానాన్ని ఇస్తారో, దానిసే సదా మథనం చేయాలి. యుక్తిగా మాట్లాడాలి. చాలా ప్రేమగా అర్థం చేయించాలి.

2. మీ వద్ద ఉన్నదంతా, జీవించి ఉండగానే తండ్రికి ఇచ్చి ట్రస్టీలుగా అయి ఒక్క తండ్రిని స్మృతి చేయాలి.

వరదానము:- తమ సర్వ శ్రేష్ఠ పొజిషన్ యొక్క నషా ద్వారా అనేకాత్మల కళ్యాణాన్ని చేసే అథారిటీ స్వరూప భవ

మేము ఆల్మైటీ అథారిటీకి పిల్లలము - ఇది సర్వ శ్రేష్ఠమైన పొజిషన్, ఈ పొజిషన్ యొక్క నషాలో ఉంటే మాయ యొక్క ఆధీనత సమాప్తమవుతుంది. ఈ అథారిటీ యొక్క స్వరూపంగా అయినట్లయితే, ఏ ఆత్మ కళ్యాణాన్ని అయినా చేయగలరు. ఎవరైతే సదా ఈ నషాలో ఉంటారో, వారు సదాకాలికమైన రాజ్య భాగ్యాన్ని ప్రాప్తి చేసుకుంటారు. ఈ అథారిటీసే సదా స్థిరంగా ఉంచుకున్నట్లయితే, విశ్వం మీ ముందు వంగుతుంది, మీరు ఎవరి ముందు వంగరు.

స్లోగన్:- చేయించేవారైన తండ్రి స్మృతి ద్వారా 'నేను' అనే దానిని సమాప్తం చేయండి.